GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం
# విశాఖపట్నం

## ఉన్నత వ్యక్తిత్వంతో విద్యార్థులు ఎదగాలి
## డిసిపి డాక్టర్ ఫకీరప్ప

విద్యాలయాలలో విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని, జూనియర్ విద్యార్థులకు సినియర్లు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని విశాఖ జోన్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కె.ఫకీరప్ప విద్యార్థులకు సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల విభాగం శనివారం తేది: 21-07-2018న నిర్వహించిన ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా సదస్సుకు ఆయన హాజరయి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.విద్యాసంస్థలలో ఎప్పుడూ వైజ్ఞానిక వాతావరణం తొణకిసలాడాలని, ర్యాగింగ్ వంటి చర్యల ద్వారా మానవతా విలువలను మరచి పోకూడదన్నారు.కొత్త విద్యార్థులలో బెరకుదనాన్ని పోగొట్టడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం ఉన్నాయన్నారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు మాట్లాడుతూ గీతం ర్యాగింగ్ లేని ప్రాంగణంగా మారడం వెనక విద్యార్థుల సహకారం ఎంతో ఉందన్నారు.గీతం తీసుకుంటున్న చర్యలను వివరించారు.కార్యక్రమంలో గీతం విద్యార్థి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సంయుక్త డైరక్టర్ డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**తేది: 21-07-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి